ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.03.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జాతీయ, రాష్ట్ర స్థాయి విపత్తు నిర్వహణ సంస్థల పని తీరును మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన విపత్తు నిర్వహణ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది.
2. మన దేశంలో సామాజిక భద్రత సౌకర్యాలు అందుకునే కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ ILO తెలియజేసింది.
3. గుజరాత్ లో ఉమ్మడి పౌర స్మృతిని అమల్లోకి తెచ్చారు.
4. IPL క్రికెట్ లో ఈరోజు రాజస్తాన్ రాయల్స్, కోల్కతా నైట్ రైడర్స్ తో గువహటిలో తలపడుతుంది.

---------------------

**FUR. REV. RS-DISASTER MGT BILL**: 2024 విపత్తు నిర్వహణ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. నిన్న రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించింది. డిసెంబర్ లోనే లోక్ సభ బిల్లుకు ఆమోదం తెలియజేసింది. 2005 విపత్తు నిర్వహణ చట్టాన్ని సవరించి జాతీయ విపత్తు నిర్వహణ ప్రాథమిక సంస్థ రాష్ట్రాల విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థల పనితీరును మెరుగుపరిచేందుకు ఈ బిల్లును అమల్లోకి తెచ్చారు. జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో విపత్తు నిర్వహణ

ప్రణాళికలను రూపొందించేందుకు సంస్థలకు ఇది అధికారం ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా రాష్ట్ర రాజధానులు మున్సిపల్ కార్పొరేషన్ లోని నగరాల కోసం ప్రత్యేక పట్టణ విపత్తు నిర్వహణ ప్రాతికార సంస్థ ఏర్పాటు చేసేందుకు కూడా బిల్లులో వీలు కల్పించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో విపరీత పరిస్థితులకు సంబంధించిన డేటా బేస్ ఏర్పాటు చేసేందుకు కూడా బిల్లులో వీలుంది. బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రపంచంలో విపత్తుల స్థాయి పరిమాణం మారిపోయాయని స్పందన కూడా అదే విధంగా అనుగుణంగా ఉండాలని అన్నారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం విపత్తు వచ్చినప్పుడు స్పందించడే కాక ముందుగానే రిస్క్ తగ్గించే నివారణ చర్యలు చేపడుతుందని ఆయన చెప్పారు. వ్యక్తి పర్యవేక్షణ నుంచి ప్రభుత్వం కృత్రిమ మేధస్సు ఆధారంగా పర్యవేక్షణకు మారాలని యోచిస్తోందని బిల్లు ద్వారా ప్రభుత్వాన్ని విపత్తుకి స్పందించడం కాకుండా సమాజానికి పౌరులకు కూడా భాగస్వామ్యం కల్పిస్తూ బహుళ కోణాల్లో స్పందన ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విపత్తు నిర్వహణ రంగంలో అంతర్జాతీయంగా మన దేశం ప్రత్యేక స్థానం సంపాదించుకుందని ఆయన అన్నారు.

**NSD**

---------------------------

## LS - FINANCE BILL

2025 ఆర్థిక బిల్లును లోక్ సభ ఆమోదించింది. కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి చేసిన ఆర్థిక ప్రతిపాదనలను అమలు చేసేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల

సీతారామన్ 2025 ఆర్థిక బిల్లు ద్వారా మునుపెన్నడూ లేని స్థాయిలో పన్నుల సడలింపు ప్రకటించామని దీనివల్ల పన్ను చెల్లింపు దారులకు తేలిక కావడంతో పాటు వ్యాపారంలో వెసులుబాటు పెరుగుతుందని అన్నారు. కొత్త నిబంధనల ప్రకారం 12 లక్షల రూపాయల ఆదాయం వరకు ఆదాయం పనులు చెల్లించనవసరం లేదని ఆమె చెప్పారు. కొత్త ఆదాయం పన్ను బిల్లు కూడా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టే అవకాశం ఉందని ఆమె తెలియజేశారు. దేశ ప్రజల ఆశయాల మేరకు 2047 నాటికి వికసిత్ భారత సాధించాలన్న లక్ష్యం మేరకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు ద్వారా అనేక చర్యలు తీసుకుందని నిర్మల సీతారామన్ చెప్పారు. తయారీ యూనిట్లకు సహాయం అందించి ఎగుమతులను ప్రోత్సహించి వాణిజ్యంలో వెసులుబాటు కల్పించడంతో పాటు సామాన్య ప్రజలకు అనేక విధాలుగా ఈ బిల్లు ఊరట కలిగిస్తుందని ఆర్థిక మంత్రి చెప్పారు. దేశీయ ఉత్పత్తిని పెంచి ముడి సరుకులపై సుంకాలు తగ్గించడం ద్వారా ఎగుమతి పోటీ దీటుగా పెంపొందేలా కూడా చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు.

**NSD**

----------------------------

**ILO - SOCIAL SECURITY:** మనదేశంలో సామాజిక భద్రత సౌకర్యాలు అందుకునే కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ తెలియజేసింది. 2021 లో 24.4% మంది కార్మికులకు సామాజిక భద్రత కవరేజ్ ఉండగా ఈ శాతం 2024లో 48.8 కి రెట్టింపు అయింది. ఐ ఎల్ ఓ 2024-26 ప్రపంచ సామాజిక భద్రత నివేదికను ఉటంకిస్తూ కార్మిక ఉపాధి శాఖ మంత్రి

మన్ సుఖ్ మాండవ్య కార్మికులకు అందిస్తున్న సామాజిక భద్రతా పథకాల విస్తరణలో ప్రగతి గురించి వివరించారు. ప్రభుత్వం దేశంలో యువజనులకు నైపుణ్యాలు పెంచి వారిని సాధికారులను చేసేందుకు కట్టుబడి ఉందని, వారి ప్రతిభ అంతర్జాతీయంగా ప్రభావం చూపేలాగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బడ్జెట్ అనంతర వేబినర్లలో భాగంగా ప్రజలపై పెట్టుబడి అనే అంశం పైన డాక్టర్ మాండవీయ మాట్లాడారు 2014-2024 సంవత్సరాల మధ్య 17 కోట్ల 10లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందని, గత ఏడాది కాలంలోనే 4 కోట్ల 60 లక్షల ఉద్యోగాలను ఏర్పాటు చేశారని చెప్పారు. నిరుద్యోగం రేటు 2017-18 లో 6% నుంచి 2023-24 3.2 శాతానికి తగ్గిందని మహిళ కార్మికుల భాగస్వామ్యం 22 శాతం నుంచి 40.3 శాతానికి పెరిగిందని కూడా మాండవీయ తెలియజేశారు.

**NSD**

----------------------------

**JAISHANKAR- JULIE BISHOP:** యునైటెడ్ నేషన్స్ ఉన్నత కార్యదర్శి ప్రత్యేక దూత జూలీ బిషప్ తో విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ నిన్న సమావేశమయ్యారు. జులి బిషప్ ప్రస్తుతం మన దేశంలో పర్యటిస్తున్నారు. ఉన్నత కార్యదర్శి అంటోనియో గుటరస్ మయన్మర్ లో తన ప్రత్యేక దూతగా నియమించారు. మయన్మార్లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం హింసత్మక ప్రదర్శనలు జరుగుతున్నాయి. 2021 లో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని కూలదాచిన సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకుంది. ఇప్పటికే భారత్, చైనా, బాంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి కీలకమైన వాణిజ్య కేంద్రాలను తిరుగుబాటు దళాలు స్వాధీనం చేసుకున్నాయి. భారత్ కి మాయన్మార్ కి మధ్య 1640 కిలోమీటర్ల పొడవైన

సరిహద్దు ఉండడంతో మయన్మార్ పొరుగు దేశాల్లో అత్యంత వ్యూహాత్మకమైన పొరుగు దేశం అని విదేశీ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

**NSD**

---------------------------

**GUJARAT-UCC:** గుజరాత్ లో ఉమ్మడి పౌర స్మృతిని అమల్లోకి తీసుకువచ్చారు. ఉత్తరాఖండ్ తర్వాత మన దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తున్న రెండవ రాష్ట్రం గుజరాత్ అని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి రిషికేష్ పటేల్ తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలందరికీ సమాన న్యాయం కల్పించేందుకు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత స్ఫూర్తితో ఈ పౌర  స్మృతిని అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్ కోట్, సూరత్, వడోదర జిల్లా కేంద్రాల్లో మూడు కొత్త వివాద పరిష్కార తీర్పు సంఘాలు ఏర్పాటు చేస్తోందని మున్సిపాలిటీలు పంచాయితీల కేసులను ఈ తీర్పు సంఘాల్లో పరిష్కరిస్తారని ఆయన తెలియజేశారు.

**NSD**

---------------------------

**CHHATISGARH-MAOISTS:** చత్తీస్గఢ్లోని బీజాపూర్ దాంతేవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా దళాలతో నిన్న జరిగిన ఎన్కౌంటర్లో ముగ్గురు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో ఒకరిని దండకారణ్య ప్రత్యేక మండల కమిటీ సభ్యుడైన సుధీర్ అలియాస్ సుధాకర్ గా గుర్తించారు. ఇటీవల ఆయనను పట్టించిన వారికి 25 లక్షల రూపాయల బహుమానాన్ని కూడా ప్రకటించారు. మావోయిస్టులు అటవీ ప్రాంతంలో దాగి ఉన్నట్లు సమాచారం అందుకున్న

పోలీసులు సంయుక్త దళాలతో గాలింపు జరిపినట్లు దంతేవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ తెలియజేశారు. ఇంతవరకు చత్తీస్గఢ్లోని బస్తర్ డివిజన్లో భద్రత దళాలతో జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో వందమంది మావోయిస్టులు మరణించారు.

**NSD**

---------------------------

**RAJIV GAUBA:** మాజీ క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబాను నీతి అయోగ్ పూర్తి స్థాయి సభ్యుడిగా నియమించారు. 1982 బ్యాచ్ ఝార్ఖండ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన రాజీవ్ గౌబా 2019 నుంచి 2024 ఆగస్టు వరకు క్యాబినెట్ కార్యదర్శిగా పనిచేశారు. మన దేశంలో కోవిడ్ స్పందన ఆర్థిక వ్యూహాలతో సహా ప్రధాన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఝార్ఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా ఆయన పని చేశారు.

**NSD**

---------------------------

**AIIMS - INDIGENOUS MRI:** మన దేశంలో తొలిసారిగా దేశీయంగా Magnetic Resonance Imaging (MRI) యంత్రాన్ని అభివృద్ధి పరచారు. ఈ యంత్రాన్ని ట్రయల్స్ నిమిత్తం వచ్చే అక్టోబర్ లో న్యూఢిల్లీ లోని All India Institute of Medical Sciences (AIIMS)లో ఏర్పాటు చేస్తారు. దీని వల్ల చికిత్స ఖర్చులు పెరుగుతాయని, ప్రస్తుతం మన దేశంలో ఉపయోగించే వైద్య పరికరాల్లో 80-85 శాతం దిగుమతి చేసుకుంటుండగా, ఆ ఆధారం తగ్గుతుందని AIIMS New Delhi డైరెక్టర్ M Srinivas చెప్పారు.

**NSD**

---------------------------

**IPL CRICKET:** IPL క్రికెట్ లో ఈరోజు రాజస్తాన్ రాయల్స్, కోల్కతా నైట్ రైడర్స్ తో గువహటిలో తలపడుతుంది. సాయంత్రం ఏడున్నరకి గువహతిలోని Barsapara Cricket Stadiumలో ఈ మ్యాచ్ ప్రారంభమౌతుంది. నిన్న రాత్రి అహ్మేదాబాద్ లో జరిగిన మ్యాచ్ లో Punjab Kings Gujarat Titansని 11 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

---------------------------

**FUR. REV. RS-DISASTER MGT BILL**: The Parliament has passed the Disaster Management (Amendment) Bill 2024 with Rajya Sabha approving it today. The Lok Sabha had passed it in December last year. The Bill amends the Disaster Management Act, 2005 and intends to strengthen the efficient working of the National Disaster Management Authority (NDMA) and the State Disaster Management Authorities (SDMA). The bill empowers the NDMA and SDMA to prepare the disaster plan at national level and state level instead of the National Executive Committee and the State Executive Committee. The Bill also empowers the state government to constitute a separate Urban Disaster Management Authority for state capitals and cities with a municipal corporation. The Bill will provide for creation of disaster database at national and state level.

Replying to a discussion on the Bill, Union Home Minister Amit Shah said, the size and scale of disasters have changed and the responses must change accordingly. He said, with this bill the government aims to go from reactive response to proactive risk reduction. The Home Minister said, from manual monitoring, the government wants to move towards AI based real time monitoring. He said, through the Bill, it wants to move from a government led response to a multi-dimensional response in which the society and citizens are involved. Mr Shah said, India has made a place internationally for advances in disaster management. On the opposition's allegation on centralization, Mr Shah said, the greatest power under the Bill has been given to the District Disaster Management Authority. He said, disaster management is in the concurrent list and it is a subject for both

Centre and State.

**ILO - SOCIAL SECURITY:** India's social security coverage has seen a significant rise. According to International Labour Organization (ILO), India's social security coverage has doubled from 24.4 percent in 2021 to 48.8 percent in 2024. Citing the ILO World Social Security Report 2024-26, Union Minister for Labour and Employment Mansukh Mandaviya highlighted the progress made in expanding social security benefits across the workforce. He emphasized the government's commitment to skilling and empowering India's youth, ensuring that their talent makes a global impact. Dr Mandaviya was speaking at the post-budget webinar on 'Investing in People.' Highlighting employment initiatives, Mr Mandaviya revealed that 17.1 crore jobs were created between 2014 and 2024, with 4.6 crore generated in the past year alone. He said, the unemployment rate has declined from 6 percent in 2017-18 to 3.2 percent in 2023-24, while female workforce participation has seen a notable increase from 22 percent to 40.3 percent. Mr Mandaviya attributed these achievements to the government's progressive policies aimed at fostering economic growth and social security.

**JAISHANKAR- JULIE BISHOP:** External Affairs Minister Dr. S Jaishankar and UN Secretary General's special envoy Julie Bishop today held talks focusing on the fast-unfolding situation in Myanmar. Bishop is currently on a visit to India. In April last year, UN Secretary-General Antonio Guterres appointed Bishop as his special envoy on Myanmar. Myanmar has been witnessing widespread violent protests demanding the restoration of democracy since the military seized power in the coup on February 1, 2021. The resistance forces have already captured many key trading points along the borders with India, China and Bangladesh. Myanmar is one of India's strategic neighbours, and it shares a 1,640 kilometre-long border with a number of northeastern states, including militancy-hit Nagaland and Manipur.

**GUJARAT-UCC:** Gujarat will become the second state in the country to implement the Uniform Civil Code (UCC) after Uttarakhand. Addressing the state assembly, State Law Minister Rushikesh Patel said this is a step towards ensuring equal justice for all the people of the state and realizing

the concept of Ek Bharat Shreshtha Bharat. The Minister further said that to speed up the judicial process, the state government has made provisions for three new arbitration tribunals at Rajkot, Surat, and Vadodara district headquarters. It has also been decided to try the cases of municipalities and panchayats in the state at the arbitration tribunal. Our correspondent reports that the budgetary demands of the Department of Law were passed in the Legislative Assembly yesterday.

**CHHATISGARH-MAOISTS:** Three Maoists have been killed in an encounter with security forces today in the border area of Dantewada and Bijapur districts in Chhattisgarh. One of these Maoists has been identified as Sudhir alias Sudhakar. He was active as a member of the Dandakaranya Special Zonal Committee. A reward of twenty-five lakh rupees was declared on him. While a reward of two lakh rupees each was declared on the two other Maoists killed today. Superintendent of Police of Dantewada district Gaurav Rai said that the police had received intelligence information about the presence of some Maoists in the Abujhmad area. After this, various security forces together conducted a joint operation in this area. So far, one hundred Maoists have been killed in various encounters with security forces this year in Bastar division of Chhattisgarh.<><>

**RAJIV GAUBA:** Former cabinet secretary Rajiv Gauba has been appointed full-time member of the NITI Aayog. A 1982-batch IAS officer of the Jharkhand cadre, Mr Gauba served as the top bureaucrat of the country for five years from 2019 to August 2024. He played a crucial role in steering major policy decisions, including India's COVID-19 response and economic recovery strategies. Mr Gauba has also served as Union home secretary, secretary in the Ministry of Urban Development and chief secretary of Jharkhand. The appointment, approved by the Prime Minister, will see Mr Gauba continuing to serve the nation under the same terms as other full-time members of the NITI Aayog, further cementing his legacy in India's administrative landscape.

**AIIMS - INDIGENOUS MRI:** India has developed its first indigenous Magnetic Resonance Imaging (MRI) machine, set to be installed at the All India Institute of Medical Sciences (AIIMS), New Delhi, by October for trials. The move aims to reduce treatment costs and reliance on imported medical devices, as 80-85 percent of equipment is currently imported. The

indigenous MRI machine will help make India more self-reliant in medical technology. Talking to reporters, the Director of AIIMS New Delhi, M Srinivas, said that this initiative will help various companies and institutions make necessary changes and ensure that the country has the best equipment in the world

**IPL CRICKET:** In the IPL T20 Cricket, Today, Rajasthan Royals will lock horns with Kolkata Knight Riders at Barsapara Cricket Stadium in Guwahati. The match will begin at 7:30 PM.
Punjab Kings defeated Gujarat Titans by 11 runs at the Narendra Modi Stadium in Ahmedabad last night.

**LS - FINANCE BILL**

The Lok Sabha has passed the Finance Bill, 2025. The Bill seeks to give effect to the financial proposals of the Central Government for the financial year 2025-2026. Replying to the discussion on the Bill, Union Finance Minister Nirmala Sitharaman said, the Finance Bill 2025 provides unprecedented tax relief to honour taxpayers and ease of doing business. She said, under the new tax regime, there will be zero income tax upto the income of 12 lakh rupees. Mrs Sitharaman announced that the New Income tax bill is likely to be taken up for discussion in the next monsoon session.

The Minister said, as per the expectation of people of the country and the goal of Viksit Bharat by 2047, the Union government has taken lots of measures through this Finance Bill. Mrs Sitharaman said, the Bill relating to customs aims to rationalize tariffs structure to address duty inversion. She added that this will support manufacturing Units, promote exports, facilitate trade and provide relief to common people. Mrs Sitharaman said, the Union budget 2025-26 aims to boost domestic production and enhance export competitiveness by reducing duties on raw materials. She informed that this Finance bill also proposed to remove seven custom tariff rates for industrial goods. The Minister said, in the Finance Bill, the government has also proposed to include 35 products in the exempted duty list to promote battery manufacturing for Electric vehicles. Besides, 28 additional capital goods have also been added in the exempted duty list for manufacturing of mobile phone batteries. She said the decision will boost domestic manufacturing. Mrs Sitharaman said, government has also proposed to

extend the period of incorporation of Start ups by five years to allow the benefits available to them which are incorporated before 1st April 2030.

Earlier, Participating in the discussion, S Jothimani of Congress raised the issue of unemployment in the country alleging that the government is doing nothing to provide relief to the common man. She said, the income tax rebate of upto 12 lakh rupees will only benefit one crore people. Jagdambika Pal of BJP said, India is the fastest growing economy in the world. He said, the country has become the top five economies in the world.